శుభ తెలంగాణ

RNI-TELTEL/2017/72695

8 అక్టోబర్ 2022

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :220

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థిగా
# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఖరారు

- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేరును ప్రకటించిన కేసీఆర్
- బీజేపీ తరపున కోమటిరెడ్డి, కాంగ్రెస్ తరపున పాల్వాయి స్రవంతి పోటీ
- కేఏ పాల్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గద్దర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉపఎన్నికకు టీఆర్ఎస్ అభ్యర్థిని ఖరారు చేశారు. కూసుకుంట్ల ప్రభాకర్ ను టీఆర్ఎస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. 2003 నుంచి టీఆర్ఎస్ పార్టీలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి క్రియాశీలకంగా పని చేస్తున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆయన గెలుపొం దారు. 2018 ఎన్నికల్లో వివరాలు 2లో..

## తొలి రోజే రెండు నామినేషన్లు దాఖలు

- మునుగోడు ఉప ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేసిన ఈసీ
- ప్రజా ఏక్తా పార్టీ తరపున నామినేషన్ వేసిన నాగరాజు
- స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన మారం వెంకట్ రెడ్డి

వివరాలు 2లో..

హైదరాబాద్ : తెలంగాణలో ఆసక్తి రేకెత్తిస్తోన్న నల్లగొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఉప ఎన్నికకు నోటి ఫికేషన్ జారీ కావడంతో శుక్రవారం నుంచే నామినేషన్ల దాఖలు కూడా ప్రారంభమైపో యింది. తొలి రోజు సాయంత్రం 4 గంటలకు నామినేషన్ల దాఖలుకు గడువు ముగియగా... రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో ప్రజా ఏక్తా పార్టీ నుంచి నాగరాజు దాఖలు చేసిన నామినేషన్ ఒకటి కాగా... రెండో దానిని స్వతంత్ర అభ్యర్థిగా మారం వెంకట్ రెడ్డి దాఖలు చేశారు. శు క్రవారం మొదలైన నామినేషన్ల దాఖలుకు ఈ నెల 14తో గడువు ముగియనుంది. అయితే నామినేషన్ల దాఖలు ప్రారంభమైన శుక్రవారం తర్వాత 2 రోజుల పాటు నామినేషన్ల దాఖలేమి ఉండదు. ఎందుకంటే..

## మాపైనా ఈడీ దాడులు జరుగుతాయి..
# సిద్ధంగా ఉన్నాం

- ఈడీ, సీబీఐ, ఐటీలను వేట కుక్కల్లా ఉపయోగించుకుంటున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్ జాతీయ పార్టీగా ఎదుగుతుందన్న కేటీఆర్
- 2024 లోక్ సభ ఎన్నికలే తమ టార్గెట్ అని వెల్లడి
- తెలంగాణ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని ప్రకటన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను వేట కుక్కల్లా వినియోగించుకుంటోం దని తెలంగాణ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తమపైనా ఈడీ దాడులు చేయించి, ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోందని.. ఆ దాడులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. 2024లో జరగబోయే లోక్ సభ ఎన్నికలే తమ టార్గెట్ అని.. ప్రస్తుతం పార్టీ పేరు మార్చామని, లోక్ సభ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారుతుందని తెలిపారు.

**కేసీఆర్ కు మంచి స్పష్టత ఉంది**

దేశంలో రాజకీయ శూన్యత ఉందని.. జాతీయ రాజకీయాలపై సీఎం కేసీఆర్ ?కు మంచి స్పష్టత ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. బీజేపీ పేరుకు జాతీయ పార్టీ అయినా.. దాన్ని కేవలం గుజరాతీలు నడుపుతున్నారని విమర్శించారు. గుజరాత్ మోడల్ అంతా ఫేక్ అని.. ప్రధాని మోదీ అసమర్థుడని ఆరోపించారు. తమకు అవకాశం వస్తే తెలంగాణ మోడల్ ను దేశవ్యాప్తంగా అమలు చేసి చూపిస్తామని చెప్పారు.

**పొరుగు రాష్ట్రాల్లో బీఆర్ఎస్ కు మద్దతు**

బీఆర్ఎస్ ప్రకటనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని.. పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి మద్దతు వ్యక్తమవుతోందని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ అమలు చేస్తున్న రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు వంటి కార్యక్రమాలను దేశమంతా అమలు చేయాలన్న డిమాండ్లు ఉన్నాయన్నారు.

**కాంగ్రెస్ కనుమరుగే..**

జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ఈ దేశానికి గుదిబండ అని.. 2024 తర్వాత ఆ పార్టీ కనుమరుగయ్యే అవకాశాలే ఎక్కువని వ్యాఖ్యానించారు.



## ఓ చిన్న గ్రామానికి ఎన్నికల ఇంచార్జ్ గా సీఎం కేసీఆర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు బై ఎలక్షన్ నేపథ్యంలో ఆ నియోజకవర్గంలోని లెంకలపల్లి అనే గ్రామానికి పార్టీ ఎన్నికల ఇంచార్జ్ గా సీఎం కేసీఆర్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడిగా ఆయనే ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. కేవలం 2085 మంది జనాభా ఉండే ఈ గ్రామానికి సాక్షత్తు ఓ రాష్ట్ర సీఎం ఎన్నికల ఇంచార్జ్ గా రానుండటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. స్వరాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు ఎన్నో ఉప ఎన్నికలను ఎదుర్కొంది. ట్రబుల్ షూటర్ గా పేరున్న మంత్రి హరీశ్ రావునో లేక మరొకరినో వివరాలు 2లో..

## వీఆర్ఏల పోరాటానికి అండగా ఉంటం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వీఆర్ఏలు 75 రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం దున్నపోతుపై వాన పడినట్లుగా వ్యవహ రిస్తోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిప డ్డారు. వినతిపత్రం ఇస్తే వీఆర్ఏల ముఖంపై విసిరికొ ట్టడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనమన్నారు. వివరాలు 2లో..



## ఓటుకు 40వేలు ఇచ్చేందుకు సిద్ధమైన్రు

హైదరాబాద్(శుభ తెలంగాణ): మునుగోడు ఉపఎన్నికతో తెలంగాణ భవిష్యత్తు ము డిపడి ఉందని బండి సం జయ్ అన్నారు. ఓటుకు 40వేలు చొప్పున ఇచ్చేం దుకు టీఆర్ఎస్ సిద్ధమైం దని ఆరోపించారు. దు బ్బాకలో 10 వేలు, హు జురాబాద్‌లో 20 వేలు పంచారని.. మునుగోడులో పరిస్థితు లు వ్యతిరేకంగా ఉన్నాయని వివరాలు 2లో..

## త్వరలోనే డిజిటల్ రూపాయి విడుదల

- తొలుత పరిమిత స్థాయి వినియోగానికే డిజిటల్ రూపాయి పరిమితమన్న ఆర్బీఐ
- అందుబాటులోని కరెన్సీకి అదనపు వెసులుబాటేనని వెల్లడి
- ఇతర కరెన్సీ మాదిరే డిజిటల్ రూపాయికి అన్ని ప్రయోజనాలు ఉంటాయని వివరణ

వివరాలు 2లో..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) శుక్రవారం ఓ కీలక ప్రకటన చేసింది. త్వరలోనే డిజిటల్ రూపాయిని విడుదల చేయనున్నట్లు ఆర్బీఐ వెల్లడించింది. సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానంలో భాగంగా ఆర్బీఐ

## తదుపరి సీజేఐ ఎవరో చెప్పండి

### సీజేఐ యూయూ లలిత్ కు కేంద్ర న్యాయశాఖ లేఖ




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యూయూ లలిత్ పదవీ కాలం నవంబర్ 8న ముగియనుంది. ఆయన ఆరోజు రిటైర్ కాబోతున్నారు. ఈ నేపథ్యం లో తదుపరి సీజేఐగా ఎవరిని నియమిస్తారో చెప్పాలంటూ జస్టిస్ లలిత్ కు కేంద్ర న్యాయశాఖ లేఖ రాసింది. కేంద్ర న్యాయమంత్రి కిరణ్ రిజిజు లేఖ రాశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (2) ప్రకారం సీజేఐ వివరాలు 2లో..

## అన్నకు చాలా చేశాను..
# గొప్పలు చెప్పుకోను



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో పర్యటిస్తున్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో జరిగిన అవినీతిపై సీబీఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. వీటిపై విచారణ జరిపించాలని వినతి పత్రం అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో మేఘా కంపెనీతో కలిసి రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని షర్మిల ఆరోపించారు. గత కొం తకాలంగా వివరాలు 2లో..




## అమలాపురంలో వెలసిన బీఆర్ఎస్ బ్యానర్లు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీకి మద్దతుగా ఆంధ్ర ప్రదేశ్ లో బ్యానర్లు, ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. పార్టీ ప్రకటించిన రెండు రోజుల్లోనే ఏపీలో పలువురు స్పందిస్తూ మద్దతు తెలుపుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి రేవు అమ్మాజీరావు పేరుతో వెలసిన ఫ్లెక్సీలపై 'జైబోలో.. జై కేసీఆర్ వివరాలు 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మరోసారి
# ఈడీ సోదాలు

- 35 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్న అధికారులు
- ఈ తెల్లవారుజాము నుంచే నిర్దేశిత ప్రాంతాలకు వెళ్లిన ఈడీ బృందాలు
- డర్టీ పాలిటిక్స్ అంటూ కేంద్రంపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విమర్శ

వివరాలు 2లో..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వేగం పెంచింది. హైదరాబాద్, ఢిల్లీ, పంజాబ్‌లోని ప్రదేశాల్లో శు క్రవారం ఉదయం నుంచి మరో సారి దాడులు చేస్తోంది. ఈ రాష్ట్రాల్లోని మద్యం కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, సరఫరా

# తొలి రోజే రెండు నామినేషన్లు దాఖలు

-మొదటి పేజీ తరువాయి

సెలవు దినాలు రెండో శనివారంతో రేపు, ఆదివారంతో ఎల్లుండి నామినేషన్ల దాఖలుకు వీలు పడదు. ఇక సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో మునుగోడుకు ఉప ఎన్నిక జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలో కోమటిరెడ్డి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు.

# వీఆర్ఏల పోరాటానికి అండగా ఉంటాం

-మొదటి పేజీ తరువాయి

వికారాబాద్ జిల్లా కొడంగల్ తహశీల్దార్ ఆఫీస్ ఎదుట వీఆర్ఏల ఆందోళనకు రేవంత్ సంఘీభావం తెలిపారు.
తమ సమస్యలపై రేవంత్ రెడ్డికి వీఆర్ఏలు వినతిపత్రం ఇచ్చారు. ప్రజా, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేసీఆర్..తగిన మూల్యం చెల్లించక తప్పదని మండిపడ్డారు. పార్టీ తరఫున వీఆర్ఏల పోరాటానికి అండగా ఉంటామని.. వారి డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.

# ఓటుకు 40వేలు ఇచ్చేందుకు సిద్ధమైన్రు

-మొదటి పేజీ తరువాయి

40వేలు పంచడానికి సిద్ధమయ్యారన్నారు. నియోజకవర్గంలో వాళ్లకు అనుకూలంగా ఉన్న అధికారులను బదిలీ చేసుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశాడనే భావన ప్రజల్లో ఉందని అన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు గెలిచినా మళ్లీ టీఆర్ఎస్ లోకే వెళ్తారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చే ప్రయత్నం చేస్తున్నారని.. కేసీఆర్ ఏం చేసినా గెలుపు బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ లిక్కర్ కుంభకోణంలో తన బిడ్డ మీద వచ్చిన ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. చికోటి ప్రవీణ్ క్యాసినో కుంభకోణంపై కూడా స్పందించడం లేదని..కేసీఆర్ మౌనం స్కాంలను ఒప్పుకున్నట్టేనని చెప్పారు.

# అన్నకు చాలా చేశాను.. గొప్పలు చెప్పుకోను

-మొదటి పేజీ తరువాయి

టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు కేసీఆర్ ప్రభుత్వంపై షర్మిల అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. అయితే భవిష్యత్తులో జగన్ మీకు సపోర్ట్ ఇచ్చే అవకాశముందా అని ఓ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు ప్రెస్ మీట్ లో షర్మిల ఆసక్తికర సమాధానం చెప్పారు. 'నేను తెలంగాణలో ఒక పార్టీ పెట్టింది రాష్ట్రంలో మార్పు తేవడం కోసం. నా గురించి నేను గొప్పలు చెప్పుకుంటే బాగోదు. ఒక్కొక్కరి వ్యక్తిత్వం ఒక్కోలా ఉంటుంది.నేను చేయాలనుకుంది..చేయాల్సిన దానికంటే ఎక్కువే చేశా. నేను చేశాను కదా? అందరూ నాకు చేయాలనుకోవడం కూడా స్వార్థం అవుతుంది' అని షర్మిల అన్నారు.

# మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఖరారు

-మొదటి పేజీ తరువాయి

పరాజయంపాలయ్యారు. ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక జరుగుతోంది. కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి, బీజేపీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేరారు. బీజేపీ తరపున ఆయన పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ తరపున పాల్వాయి స్రవంతి బరిలో నిలిచారు. దీంతో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ తరపున రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారే బరిలోకి దిగినట్టయింది. మరోవైపు, కేఏ పాల్ కు చెందిన ప్రజాశాంతి పార్టీ తరపున ప్రజా యుద్ధనౌక గద్దర్ పోటీ చేస్తుండటం తెలిసిందే. ఇంకోవైపు, అన్ని ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడంతో... మునుగోడులో ఎలక్షన్ హీట్ పెరిగింది. అన్ని పార్టీల నేతలు మునుగోడు నియోజకవర్గంలో మకాం వేశారు. గడపగడపకు వెళ్తూ ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. కేసీఆర్ జాతీయ పార్టీని ప్రకటించిన నేపథ్యంలో, మునుగోడులో టీఆర్ఎస్ కు ఈ గెలుపు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారింది. బీజేపీ, కాంగ్రెస్ లు కూడా ఇక్కడ గెలుపొంది సత్తా చాటాలనే పట్టుదలతో ఉన్నాయి.

# ఓ చిన్న గ్రామానికి ఎన్నికల ఇంచార్జ్ గా సీఎం కేసీఆర్

-మొదటి పేజీ తరువాయి

నియోజవర్గ ఇంచార్జులుగా పార్టీ నియమించింది. కానీ స్వయంగా కేసీఆర్ ఇంచార్జ్ గా రావడం... అది కూడా ఓ చిన్న గ్రామానికి కావడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. దీంతో మునుగోడు ఎన్నికను అధికార టీఆర్ఎస్ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థమవుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక.. మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి అనే ఈ చిన్న గ్రామం 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటలా మారింది. అయితే కొన్ని నెలల కిందట స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరడంతో టీఆర్ఎస్ నాయకులు ఈ గ్రామంపై పోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే నెల కిందట కాంగ్రెస్ కు చెందిన గ్రామ సర్పంచ్ సతీశ్ 500 మందితో కలిసి కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ లో చేరారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుల్లో సతీశ్ మఖ్యమైనవాడు. మనుగోడు ఎన్నికల కోసం టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులకు మునుగోడు ప్రచార బాధ్యతలు అప్పజెప్పింది పార్టీ అధిష్టానం. ఈ క్రమంలోనే మర్రిగూడ మండలానికి మంత్రి హరీశ్ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు ఆయన పరిధిలోని ఓ చిన్న గ్రామానికి సీఎం కేసీఆర్ ఎన్నికల ఇంచార్జ్ గా చార్జ్ తీసుకోనున్నారు. ఓ వైపు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానంటూ బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన కేసీఆర్... ఇప్పుడు ఓ గ్రామానికి ఎన్నికల ఇంచార్జ్ గా రావడమేంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా వచ్చే నెల 3న మునుగోడు ఉప ఎన్నిక జరగనుంది.

# తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సిద్ధం!...

## 119 నియోజకవర్గాలకు ఇంచార్జీలను ప్రకటించిన బండి సంజయ్!

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. క్రితం సారి నిర్ణీత సమయానికి 6 నెలలు ముందుగా తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఫలితంగా ప్రస్తుత సభకు వచ్చే ఏడాది డిసెంబర్ నాటికే గడువు ముగియనుంది. ప్రతి ఐదేళ్లకోమారు ఎన్నికలు జరగాలన్న నిబంధన మేరకు వచ్చే ఏడాది డిసెంబర్‌లోగానే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ మేరకు అధికార టీఆర్ఎస్‌తో పాటు విపక్షాలు కూడా రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. రెండు వరుస ఉప ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీతో రెట్టించిన ఉత్సాహంతో సాగుతున్న బీజేపీ ఈ దఫా తెలంగాణలో అధికార పగ్గాలు దక్కేది తమకేనన్న ధీమాతో ఉంది. అదే భావనతో సాగుతున్న బీజేపీ రాష్ట్ర శాఖ శుక్రవారం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంచార్జీలను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పూర్తి స్థాయి జాబితా విడుదల చేశారు. నియోజకవర్గాల ఇంచార్జీలే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్న నేపథ్యంలో... తాజా జాబితాతో బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించినట్టేనన్న వాదనలు వినిపిస్తున్నాయి.



## ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మరోసారి

# ఈడీ సోదాలు

-మొదటి పేజీ తరువాయి

గొలుసు నెట్‌వర్క్‌లకు సంబంధించిన వారికి చెందిన ప్రాంగణాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈడీ అధికారుల బృందాలు తమ ప్రధాన కార్యాలయం నుంచి ఈ తెల్లవారుజామునే నిర్దేశిత స్థానాలకు బయలుదేరాయి. కాగా, ఈ దాడులపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంపై మరోసారి విరుచుకుపడ్డారు. వీటిని "డర్టీ పాలిటిక్స్" అని విమర్శించారు. " మనీష్ సిసోడియాకు వ్యతిరేకంగా సాక్ష్యాలను కనుగొనాలన్న ఏకైక లక్ష్యంతో మూడు నెలల నుంచి 500 కంటే ఎక్కువ దాడులు, 300 పైచిలుకు మంది సీబీఐ/ఈడీ అధికారులు 24 గంటలూ పనిచేస్తున్నారు. కానీ, ఇప్పటిదాకా ఏదీ కనుగొనలేకపోయారు. ఎందుకంటే అక్కడ ఏ తప్పూ జరగలేదు. ఇంత మంది అధికారుల సమయాన్ని తమ నీచ రాజకీయాల కోసం వృథా చేస్తున్నారు. ఇలాంటి దేశం ఎలా పురోగమిస్తుంది?" అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కంపెనీకి రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు...



మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. కోమటిరెడ్డి క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారంటూ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ఓ ట్వీట్‌ను పోస్ట్ చేశారు. ఓ తెలుగు న్యూస్ ఛానెల్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాలుపంచుకున్న సందర్భంగా 6 నెలల క్రితం తన కంపెనీకి రూ.18 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు దక్కిందని కోమటిరెడ్డి స్వయంగా వెల్లడించారు. ఓపెన్ బిడ్డింగ్‌లో పాల్గొన్న తన కంపెనీ ఈ కాంట్రాక్టును సాధించిందని ఆయన చెప్పారు. ఈ వీడియోను టీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో వైరల్ చేశారు.
ఇదే వీడియోను తన ట్వీట్‌కు జత చేసిన కేటీఆర్... రూ.18 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు దక్కినందుకే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని తెలిపారు. ఇది క్విడ్ ప్రోకో కాక మరేమిటని కూడా ఆయన ప్రశ్నించారు. ఇక రాజగోపాల్ రెడ్డి బాటలోనే ఆయన సోదరుడు, కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సాగితే మంచిదంటూ కేటీఆర్ చురక అంటించారు.న

# ఖమ్మం జిల్లాలో వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చివేసిన వెధవలను వెంటనే అరెస్ట్ చేయాలి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చివేశారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ విగ్రహాలను కూల్చిన పిరికిపందల్లారా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ప్రజల్లో ముఖం చెల్లక, ప్రజలు మిమ్మల్ని చీదరించుకుంటున్నారన్న అసహనంతో వైఎస్సార్ విగ్రహాలను కూల్చుతున్నారా? అంటూ నిలదీశారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీకి వస్తున్న ఆదరణను తట్టుకోలేక, మా ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేని దౌర్భాగ్యుల్లారా అంటూ మండిపడ్డారు. మాతో చర్చించే దమ్ములేని దద్దమ్మలారా... విగ్రహాలు కూల్చినంత మాత్రాన జనం గుండెల్లో కొలువైన వైఎస్సార్ స్థానాన్ని ఎవరూ కూల్చలేరని షర్మిల స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చివేసిన వెధవలను వెంటనే అరెస్ట్ చేసి చట్టప్రకారం



శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చర్యలకు పాల్పడిన వారు ఎవరైనా సరే వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

# ప్రగతి భవన్ కు పాలపిట్ట.. జంతు ప్రేమికుల ఆగ్రహం



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వివాదంలో చిక్కుకున్నారు. దసరా పర్వదినాన పాలపిట్టను చూస్తే మంచి జరుగుతుందనే నమ్మకం తెలంగాణలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పండుగ రోజున చూసేందుకు ప్రగతి భవన్ కు పాలపిట్టను ముఖ్యమంత్రి తెప్పించుకున్నారు. సీఎం కోసం అధికారులు పాలపిట్టను పంజరంలో బంధించి తీసుకొచ్చారు.
ఇప్పుడు దీనిపైనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం పాలపిట్టను బంధించడం నేరం. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారు శిక్షార్హులు అవుతారు.

# తదుపరి సీజేఐ ఎవరో చెప్పండి

-మొదటి పేజీ తరువాయి

సీనియార్టీ ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. జస్టిస్ యూయూ లలిత్ తర్వాత ఈయనే సీనియర్. దీంతో, జస్టిస్ చంద్రచూడ్ పేరును సీజేఐ ప్రతిపాదించే అవకాశం ఉంది. ఒకవేళ సీజేఐగా జస్టిస్ చంద్రచూడ్ బాధ్యతలను చేపడితే రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో ఉంటారు. 2024 నవంబర్ 10న ఆయన రిటైర్ అవుతారు.

## అమలాపురంలో వెలసిన

# బీఆర్ఎస్ బ్యానర్లు

-మొదటి పేజీ తరువాయి

' అంటూ నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.
కాగా బీఆర్ఎస్ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే ఏపీలో ఆనందాలు వ్యక్తమయ్యాయి. విజయవాడలోని వారధి ప్రాంతంలో కేసీఆర్?కు శుభాకాంక్షలు తెలియచేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుపై హోర్డింగ్?లు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండి రమేశ్ పేరిట వెలసిన హోర్డింగ్?పై జయహో కేసీఆర్ అంటూ ఆయన చిత్రంతో పాటు మంత్రి కేటీఆర్ చిత్రాలను ముద్రించారు.
వారధి సెంటర్?తో పాటు నగరంలోని వేర్వేరుచోట్ల పోస్టర్లు, హోర్డింగ్?లు ఏర్పాటయ్యాయి. దసరా నవరాత్రోత్సవాల సందర్భంగా కేసీఆర్ ప్రకటనను స్వాగతిస్తూ ఇంద్రకీలాద్రిపై ఏపీ టీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.

# త్వరలోనే డిజిటల్ రూపాయి విడుదల

-మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ఈ ప్రకటనను విడుదల చేసింది. డిజిటల్ రూపాయిపై అవగాహన పెంచడంతో పాటుగా సీబీడీసీ గురించి దేశ ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. నిర్దిష్ట వినియోగం కోసం త్వరలోనే డిజిటల్ రూపాయిని ప్రవేశపెట్టనున్నట్లు ఆర్బీఐ సదరు ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా ఈ డిజిటల్ రూపాయినియ పరిమిత స్థాయి వినియోగానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కరెన్సీకి డిజిటల్ రూపాయి అదనపు వెసులుబాటు మాత్రమేనని కూడా ఆర్బీఐ వెల్లడించింది. అయితే ఇతర డిజిటల్ కరెన్సీ మాదిరే అన్నీ లావాదేవీ ప్రయోజనాలు డిజిటల్ రూపాయికి కూడా ఉంటాయని వివరించింది.

# కేసీఆర్ బీఆర్ఎస్ కుట్రను త్వరలో బహిర్గతం చేస్తాం: కోదండరామ్?



తెలంగాణ సీఎం కేసీఆర్ జాతీయ పార్టీ విఫల ప్రయోగమని, ఇందులోని డొల్లతనాన్ని ఢిల్లీ స్థాయిలో బయటపెడతామని తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్ పేర్కొన్నారు. త్వరలో హైదరాబాద్, ఢిల్లీలలో సదస్సులు పెట్టి బీఆర్ఎస్, కేసీఆర్ కుట్రలను బహిర్గతం చేస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తెలంగాణ అస్తిత్వాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారని మండిపడ్డారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆ రెండూ కేసీఆర్ కు లేవు..**

జవహర్ లాల్ నెహ్రూ, అంబేద్కర్ వంటి వారికి కచ్చితమైన సిద్ధాంతాలు ఉన్నాయని, ఆ దిశగానే ఆర్థిక నమూనాను తయారు చేశారని కోదండరామ్ చెప్పారు. వారి పేర్లను వల్లె వేసే కేసీఆర్‌కు ఆ రెండూ లేవని విమర్శించారు. కేసీఆర్ కేవలం తక్షణ రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఆలోచిస్తారని ఆరోపించారు. కేసీఆర్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే జాతీయ పార్టీ పేరుతో నాటకాలు ఆడుతున్నారని.. కుటుంబ ఆర్థిక అవసరాల కోసం అధికారాన్ని వాడుకుంటున్నారని మండిపడ్డారు.

**ఆస్తులు ఎలా పెరిగాయి?**

తెలంగాణ అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేస్తున్నట్టు కేసీఆర్ చెప్తూ ఉంటారని.. మరి వారికి ఆస్తులు పెంచుకునేందుకు సమయం ఎలా దొరికిందని కోదండరామ్ నిలదీశారు. మునుగోడు ఉప ఎన్నికలో టీజేఎస్ పార్టీ పోటీ చేస్తుందని.. త్వరలో అభ్యర్థిని ప్రకటిస్తామని చెప్పారు. ప్రజా గాయకుడు గద్దర్ ను ఉమ్మడి అభ్యర్థిగా నిలబడితే.. తాము కూడా మద్దతిస్తామన్నారు.

# గురువులను గుర్తుంచుకొని సన్మానించడం అభినందనీయం.

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య.
- తొర్రూరు సిద్ధార్థ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



విద్య నేర్పిన గురువులను గుర్తుంచుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించి గురువులను సన్మానించడం అభినందనీయమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ ప్రైవేటు పాఠశాలలో 2005-2006 పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలలో సమావేశమై వారికి విద్య నేర్పిన గురువులను శాలువాతో సన్మానించి.. పాదాభివందనం చేసి గురువుల నుండి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 16 సంవత్సరాల క్రితం 10వ తరగతి విద్యార్థులు సమావేశమై గురువులను కూడా ఆహ్వానించి సన్మానించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. నేటి సమాజంలో నిమిషం కూడా తీరికలేని మనుషుల జీవితంలో గురువులను గుర్తించి పాదాభివందనం చేయడం సిద్ధార్థ పాఠశాలలో చదివిన విద్యార్థులకు గురువుల నేర్పించిన క్రమశిక్షణ వల్లనే సాధ్యమైందని పాఠశాలల్లోని ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాలలో చదివిన తూర్పాటి రవి టిఆర్ఎస్ పార్టీలో ముందుకు సాగుతూ తన భార్యను కౌన్సిలర్గా గెలిపించి పట్టణంలో సేవలందిస్తున్న సందర్భంగా రవిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యంతో పాటు ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెంకన్న, భాస్కర్, యాదగిరి, సోమ సుందర్, రాజు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ్ ఆంజనేయ స్వామి నూతన కమిటీ ఎన్నిక



పట్టణ కేంద్రంలోని బంజారా నగర్ లో ఉన్న శ్రీ అభయ్ంజనేయ స్వామి నూతనంగా కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా ధరావత్ వాగేష్ నాయక్,ప్రధాన కార్యదర్శి ధరావత్ జైసింగ్ నాయక్,కోశాధికారిగా భూక్య తారాసింగ్ నాయక్,గౌరవ అధ్యక్షులు భూక్య విద్య సాగర్, ఉపాధ్యక్షుడిగా ధరావత్ శంకర్ నాయక్,భుక్య హేమంత్ నాయక్, ధరావత్ నెహ్రూ నాయక్,సంయుక్త కార్యదర్శిలు ధరావత్ బాలు నాయక్, భూక్య పంత్య నాయక్, ముఖ్య సలహాదారులు భూక్య బాబు నాయక్,ధరవత్ శ్రీనాథ్ నాయక్,తేజవత్ బాలాజీ నాయక్, ధరావత్ రాజేష్ నాయక్, ధరావత్ శంకర్ నాయక్,ధరావత్ కిషన్ నాయక్,ధరావత్ సుధాకర్ నాయక్, ధరవత్ సోమన్న నాయక్,భూక్య బాబురావు నాయక్,భూక్య శ్రీనివాస్ నాయక్,కార్యవర్గ సభ్యులు ధరవత్ శశి కుమార్,తేజవత్ సురేష్,భూక్య గణేష్,భూక్య అరుణ్ కుమార్, ధరావత్ రవి కుమార్,బానోత్ సురేష్, ధరావత్ సంతోష్ కుమార్ లను ఎన్నుకున్నారు.


# 20 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



20 ఏండ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. శుక్రవారం స్థానిక కిరాణం మర్చంట్ వెల్ఫేర్ ఫంక్షన్ హాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి, సంజీవరెడ్డి, సోమయ్య తో పాటు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో,ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడపడం సంతోషంగా ఉందని అన్నారు.విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు వజినేపల్లి అనిల్ కుమార్,పూర్వ విద్యార్థులు వినోద్, నరేష్, శ్రీను శ్రీకాంత్, శ్రావణ్, వీరస్వామి, మల్లేష్, రామచందర్, రాంమూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ కు చెందిన ఆ సిరప్ లు వాడొద్దన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ......

(శుభ తెలంగాణ / అలర్ట్ ) గాంబియాలో 66 మంది మరణాలకు కారణం భారతదేశానికి చెందిన ఒక ఫార్మా కంపెనీ తయారుచేసిన సిరప్ లే కారణమన్న విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అంతేకాదు సదరు ఫార్మా కంపెనీ సిరప్ లను వాడొద్దంటూ హెచ్చరించింది. 66 మంది మరణాలకు ఆ సదరు కంపెనీ సిరప్ లకు లింకు ఉంటుందన్న వ్యాఖ్యలు చేసిన డబ్ల్యూహెచ్ వో ప్రకటన ఇప్పుడు సంచలనంగా మారింది తాజాగా డబ్ల్యూహెచ్ వో చీఫ్ టెడ్రోస్ విడుదల చేసిన ప్రకటనలో భా రతదేశానికి చెందిన మెయిడెన్ ఫార్మాసిటికల్స్ ఉత్పత్తి చేసిన దగ్గు,జలుబు, సిరప్ లను వాడటం వల్ల చిన్నారుల కిడ్నీలు దెబ్బతిని మరణించి ఉంటారని తాము భావిస్తున్నట్లు తెలిపారు. తాజాగా ఉదంతంతో భారత్ కు చెందిన మెయిడెన్ కంపెనీతో పాటు ఆ దేశ ఔశధ నియంత్రణ మండలిపై నా విచారణ ఉంటుందన్నారు.ఈ కలుషిత మెడిసిన్స్ సౌత్ ఆఫ్రికా దేశం వెలుపల పంపిణీ చేసి ఉండొచ్చు అన్నారు వాటిని ఎట్టి పరిస్థితుల్లో వాడొద్దన్న ఆయన మెయిడెన్ కంపెనీ తయారు చేసిన సిరప్ ల వివరాలని వెల్లడించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సిరప్ బ్రాండ్ పేర్లను చూస్తే...



World Health Organization

20, AVENUE APPIA – CH-1211 GENEVA 27 – SWITZERLAND – TEL CENTRAL +41 22 791 2111 – FAX CENTRAL +41 22 791 3111 – WWW.WHO.INT

Ref. RPQ/REG/ISF/Alert N°6/2022: PRODUCTS CONTAMINATED WITH DIETHYLENE GLYCOL AND ETHYLENE GLYCOL
The products listed below are manufactured by MAIDEN PHARMACEUTICALS LIMITED (Haryana, India) and were identified to date in The Gambia

| Product Name | PROMETHAZINE ORAL SOLUTION BP | KOFEXMALIN BABY COUGH SYRUP | MAKOFF BABY COUGH SYRUP | MAGRIP N COLD SYRUP |
|---|---|---|---|---|
| Reported active ingredients | Promethazine | Pheniramine Maleate, Ammonium chloride, Menthol | Chlorphenamine Maleate, Phenylephrine HBR, Dextromethorphan syrup | Paracetamol Phenylephrine HCL, Chlorphenamine Maleate |
| Stated manufacturer | MAIDEN PHARMACEUTICALS LIMITED (Haryana, India) | MAIDEN PHARMACEUTICALS LIMITED (Haryana, India) | MAIDEN PHARMACEUTICALS LIMITED (Haryana, India) | MAIDEN PHARMACEUTICALS LIMITED (Haryana, India) |
| Lot number | ML21-202 | ML21-199 | ML21-203 | ML21-198 |
| Mfg. date | Dec-21 | Dec-21 | Dec-21 | Dec-21 |
| Exp. date | Nov-24 | Nov-24 | Nov-24 | Nov-24 |
| Packaging language | English | English | English | English |
| Available photograph | | | | |

WHO Global Surveillance and Monitoring System for Substandard and Falsified Medical Products
For more information, please visit our website. Email: rapidalert@who.int

# ప్రభుత్వాస్పత్రి సిబ్బందికి దుస్తువులు పంపిణీ

## మణికంఠ ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకులు బి.రఘుగౌడ్,అర్చన



హయత్ నగర్ ప్రభుత్వాస్పత్రి సిబ్బందికి అబ్దుల్లాపూర్మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన మణికంఠ ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకులు బి.రఘుగౌడ్, అర్చన దంపతులు ఉచితంగా దుస్తువులు పంపిణీ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా హయతనగర్ లోని ప్రభుత్వాస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షుడు, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొత్త కిషన్ గౌడ్, శివగంగ కాలనీ అధ్యక్షుడు తొంట బాబు హాజరై సిబ్బందికి దుస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘుగౌడ్, అర్చన దంపతులు ప్రభుత్వాస్పత్రి సిబ్బందికి ఉచితంగా దుస్తువులు అందజేయడం అభినందనీయమన్నారు. పేదలకు నిరంతరం సేవలందిస్తున్న ఆస్పత్రి సిబ్బందికి తోడ్పాటునందించడం సంతోషకరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వసంత, డాక్టర్ ఆలేఖ్య, నాయకులు ముద్దం వీరస్వామి యాదవ్, చక్రపాణి, కృష్ణారెడ్డి, రవీందర్ గౌడ్, వెంకటేష్ యాదవ్, పోచయ్య, ప్రవీణ్, బాల్రాజు గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు




మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని తాళ్ల సంకిసా గ్రామం శివారు వస్రాంతండా గ్రామంలో వివిధ పార్టీల నుండి డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు, టి పి సి సి కమిటీ సభ్యులు మాలోత్ నెహ్రూ ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 150 కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నెహ్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కెసిఆర్,టిఆర్ఎస్, బిఆర్ఎస్,అంటు మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారన్నరు. రైతు రాజు కావాలన్న పేదోడు ఉన్నోడు కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని రాబోయే ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, లాలు నాయక్, శ్యామల శ్రీనివాస్,వెంకన్న, రాందాసు తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ అండదండలతోఅక్రమంగా భూమిని లాక్కోవాలని ప్రయత్నం....

- పలుమార్లు దాడికి పాల్పడి రెండు సార్లు హత్య యత్నం చేశారని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు
- తన సొంత భూమిని సాగు చేసుకుంటుంటే అడ్డు పడుతున్న అన్న కొడుకులు.....

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్నతండా గ్రామ పరిధిలో మంగీలాల్ అనే రైతు తన ఆర్థిక పరిస్థితుల వల్ల పొత్తులో వచ్చిన 10 గుంటల వ్యవసాయ భూమిని అప్పుడున్న మార్కెట్ ధర కంటే తక్కువకే అంటే సుమారు 4 లక్షలు ఉన్న భూమిని 2 లక్షలకే తన అన్న కొడుకులైన కృష్ణ రాజేందర్ లకు అమ్మకం చేశాడు అందులో సగ భాగం రూపాయలు లక్ష చెల్లించి మిగితా లక్ష రూపాయలు వచ్చే పంటల మీద చెల్లిస్తామని పెద్ద మనుషులు సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నారు ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించకపొగ మరల తిరిగి అమ్మకం చేసిన భూమి కాకుండా తన సొంత వ్యసాయ భూమిని సాగు చేస్తుంటే.... దానికి అడ్డు పడుతూ పలుమార్లు దాడికి పాల్పడి రెండు సార్లు హత్య యత్నం చేశారు. ఇది ఇలా ఉండగా విత్తనాలు పెట్టే అవకాశం ఎట్లాగో కోల్పోయాము కనీసం మినుములు అయినా నాటుదామని వారం రోజుల క్రితం భూమి సాగు చేయడానికి ట్రాక్టర్ తో భూమిని దున్నుతుంటే కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో కృష్ణ తన భార్య రాజేందర్ భార్య అందరూ కలిసి మంగీలాల్ కుటుంబం పై దాడి చేసి ట్రాక్టర్ డ్రైవర్ ని బెదిరించి ట్రాక్టర్ తాళలు గుంజుకున్నారు దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పిటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలనీ మంగీలాల్ కోరారు....



# బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జక్కుల యాదగిరి



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా జక్కుల యాదగిరి నియమితులైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జక్కుల యాదగిరికి అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడతానని,తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు క్షేత్రస్థాయిలో బీసీలను సంఘటితం చేసి వారి బలోపేతానికి కృషిచేస్తానని హామీనిచ్చారు. తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం నాగేశ్వర్ గౌడ్, విద్యార్థి నాయకులు విక్రంగౌడ్, శ్రీనివాసులుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# దామరవంచలో భయం భయం.





పట్టించుకోని ప్రజా ప్రతినిధులు.

పొద్దున్నే లేవగానే పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కాలం గడిపే నిరుపేద కుటుంబం.ఆ కుటుంబంలో యజమానైనా ఆంగోతు.రాము ఉదయాన్నే లేచి పొలం దగ్గరికి వెళ్ళగా రాముకు క్షుద్ర పూజలు చేసిన క్షుద్ర పూజ సామాగ్రి ఆనవాళ్లు కనపడటంతో భయంతో ఇంటికి పరుగులు పెట్టాడు ఈ సంఘటన గత కొద్ది రోజులకు ముందు జరిగిన సంఘటన మరువకముందే ఇంట్లో కూడా క్షుద్ర పూజలు చేసి పసుపు కుంకుమ, క్షుద్ర పూజల సామాగ్రిని వదిలేసి వెళ్లిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని దామరవంచ గ్రామంలో చోటు చేసుకుంది.ప్రజా ప్రతినిధులకు అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని, కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్షుద్ర పూజల భయాందోళనకు గురైన ఆ కుటుంబం పొలం దగ్గరికి వెళ్ళాలా,వద్దా ఇంట్లో ఉండాలా, వద్దా ఊరే వదిలేసి ఎటైనా వెళ్లిపోవాల అనే ఆలోచనలు ఆ కుటుంబంలో ఉన్న వ్యక్తులలో మొదలైన అంశం. ఇప్పటికైనా మా కుటుంబాన్ని పట్టించుకోని దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని,ఈ సంఘటన వెలుగులోకి రావడంతో ఆ గ్రామంలో ఉన్న ప్రజలు భయంభయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడిపే పరిస్థితి వచ్చింది. టెక్నాలజీపరంగా ముందుకు పోతున్న మానవాళి, అంతరిక్షంలో దూసుకుపోతున్న తరుణంలో మూఢనమ్మకాల నెపంతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# బెల్టు తీసేది ఎప్పుడు





**కలెక్టర్ ను కలిసిన తీయని బెల్ట్ మండల పరిధిలో బెల్టుషాపుల పర్వం...వీదికో షాపు బ్రాండ్ లు వైన్ షాప్ ల లో దొరకవు... బెల్ట్ షాప్ కి వెళ్లాల్సిందే**
**అక్కడ కోటర్ కి 40 నుండి 50 రూ. అదనంగా చెల్లించాల్సిందే.....అంతా మాయ**
**అధిక ధరలతో సామాన్యులపై భారం**
**బెల్టు షాపుల పై చర్యలు తీసుకోవాలని మద్యం దారులు వేడుకోలు**

మహబూబాబాద్ జిల్లా బయ్యారంః మండలంలోని మూడు వైన్ షాపులు ఉన్నాయి కానీ ఒక్క వైన్ షాప్ లో కూడా బ్రాండెడ్ మందు దొరకదు బెల్ట్ షాపుకు వెళ్లాల్సిందే.....మండల పరిధిలోని బెల్టుషాపుల పర్వం కొనసాగుతుంది. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన మద్యం సిండికేట్ దందా మొదలైంది. వైన్ షాపు యజమానులు ప్రయివేటు సైన్యంతో రహదారులపై కాపలా కాస్థున్నారు.జిల్లా కేంద్రంలో వైన్ షాపుల నుండి దావత్ లకు పండుగ వేడుకలకు తెచ్చు కొనే వారిని పట్టుకునే అధికారం వీరికి ఎక్కడిది..అంటున్నారు .ఇక్కడి జనం..వారు అధిక ధరలకు బెల్టు షాపులకు విక్రయిస్తే బెల్టు షాపు వారు ఒక్కో బాటిల్ పై 40 నుండి 50 రూపాయలకు విక్రయిస్తూ సామాన్య మానవుని జేబులను కాళీ చేస్తున్నారు.సమస్య ఎక్కడ మొదలైంది. అసలు వైన్ షాప్ లలో బ్రాండ్స్ ఎందుకు దొరకడం లేదు. ఇవన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి..? అనేది సామాన్య మానవుని ప్రశ్న. బయ్యారం అడ్డాగా సిండికేట్ ని ఏర్పాటు చేసుకొని అధిక ధరలకు విక్రయిస్తూ వైన్ షాప్ వారు అధిక మొత్తంలో వారి జేబులు నింపుకుంటున్నారు. మండల పరిధిలోనే బెల్ట్ షాపుల విషయమై అధికారుల అండతో బెల్టు షాపు వారు అధిక ధరలకు విక్రయిస్తూ వారికి అంతో ఇంతో కమిషన్ అందిస్తున్నారనేది సమాచారం. ఎక్కడ తెచ్చుకున్న గవర్నమెంట్ కే కదా ఖజానా నింపేది...అయిన వారికి అంచున..కాని వారికి కంచాన పెట్టి ప్రజల ఖజానా కొల్లగొడుతున్నారు.దీనిపై అఖిలపక్షం కలెక్టరు పిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు శూన్యం......

## కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు...



మహబూబుబాద్ జిల్లా కురవి మండలం తాళ్లసంకీసా గ్రామ శివారు వస్రాంతండ గ్రామంలో అధికారం పార్టీ నుండి 200 కుటుంబాలు ఎస్టీ సెల్ నాయకుడు అంగోత్ బాలకృష్ణ ఎస్టీ సెల్ సెక్రటరీ కర్నావత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియేజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యలు మరియు టీపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు....నెహ్రూ నాయక్ మాట్లాడుతూ 2023 లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని,నీయేజకవర్గ లో రాబోయే రోజుల్లో భారీ చేరికలు ఉంటాయని అన్నారు....టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక హామీ కూడా నెరవేర్చాలేదు ఈ ప్రభుత్వంలో అధిక రెట్లు పెరిగాయని ,సామాన్యులు బతకలేని పరిస్థితి లో ఉన్నారని అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారం లో రాగానే రాహుల్ గాంధీ గారు వరంగల్ డిక్లేరేషన్ ఇచ్చిన హామీని అమలు చేస్తామని డోర్నకల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో కురవి మండల బాధ్యలు వద్దుల మహేందర్ రెడ్డి మండల నాయకులు శ్యామల శ్రీనివాస్, వెంకన్న, వీరు నాయక్,రాందాస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గుగులోత్ నవీన్,విజయ్ ,రాజపుట్ లాలు నాయక్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ఘనవిజయం

● కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మునుగోడు ఉప ఎలక్షన్ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ నిజాం నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మునుగోడు ఉప ఎన్నికలకు రాజగోపాల్ రెడ్డి ఘన విజయం సాధించడం కోసం మనమందరం కలిసికట్టుగా పని చేద్దామంటూ వారు చౌటుప్పల్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ పవన్, బి.యన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారు గూడెం నరసరావుపేటగ్రామంలో విషాదం ఒకరు గుండెపోటుతో మరొకరు యాక్సిడెంట్ తో మృతి







తల్లాడ మండల పరిధిలోని గోపాలపేట పంచాయతీలో ఉన్న నరసింహారావు పేట దగ్గర శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపిశెట్టి వంశీ (20)సంవత్సరాలు మణుగూరు డిపో బస్సు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు అన్నారుగూడెం గ్రామానికి చెందిన సోదా రామారావు (40) సంవత్సరాలు శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించారు ఇరువురు కూడా యువకులు కావడంతో రెండు గ్రామాల్లో విషాద ఛాయలు ఏర్పడ్డాయి దసరా పండుగ సందర్భంగా వచ్చిన బంధువులు కూడా కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి సంతోషంగా పండగ నిర్వహించుకోగా పండగ తెల్లారే ఇరు కుటుంబాల్లో విషాదచాయలు నెలకొన్నాయి

## రామానుజవరంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



మండలం రామానుజవరం గ్రామంలో గురువారం రాత్రి సర్పంచ్ ఎంపీటీసీలు శీలం కోటారెడ్డి శివపార్వతి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష ,కార్యదర్శులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్ ,మండల నాయకులు దిరిశాల దాసురావు పాల్గొని బతుకమ్మకు పూజలు చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బతుకమ్మ కమిటీ సర్పంచ్ ,ఎంపీటీసీ శీలం కోటారెడ్డి,శివపార్వతి దంపతులను నూతన వస్త్రాలను బహుకరించి, శాలువలతో సన్మానించి, ఆడపడుచులు కోలాట నృత్యాలతో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యన్నం శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిల్లి కృష్ణయ్య, వార్డు సభ్యులు బొగ్గుల రామకృష్ణ రెడ్డి, కోడూరు సత్యనారాయణ, జంగా సమీరా, బతుకమ్మ కమిటీ సభ్యులు బొగ్గుల బ్రహ్మానంద రెడ్డి, వేణు,కోటమ్మ, శ్రీలక్ష్మీ, శ్రీనిధి, అనూష ఆడపడుచులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా కనకదుర్గమ్మ ఊరేగింపు ఆకట్టుకున్న వేషధారణలు



దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి కనకదుర్గమ్మ అమ్మవారిని తల్లాడ పట్టణంలో ఊరేగించారు. గత తొమ్మిది రోజులు పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చివరిరోజు ఆలయ కమిటీ చైర్మన్ పస్తం రంగారావు (గురుస్వామి) ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో భారీర్యాలీ నిర్వహించారు. ఆంధ్రా నుంచి వచ్చిన వివిధ కళాకారుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.డప్పు వాయిద్యాలు,మేళతాళాలతో అమ్మవారిని ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎస్ కే ఈసుబ్, ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, నంబూరు మోహన్ రావు, భూమా ప్రసాదు,పస్తం మద్దిరామయ్య,గుండ్ల సురేష్, మిట్టపల్లి నరసింహారావు, వెంకటరెడ్డి,వినోదు,చల్లా లక్ష్మయ్య, మొక్క సైదులు, శ్రీనివాసరావు,బొడ్డు రామ్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం,నరసింహారావుపేటలో ఘనంగా ముగిసిన బతుకమ్మ సంబరాలు





తొమ్మిది రోజుల పాటు సాగిన సద్దుల బతుకమ్మ సంబరాలు గురువారం,తల్లాడ మండలం లోని,అన్నారుగూడెం గ్రామంలోని దొరవారి బజారులో, నరసింహరావుపేట, గ్రామంలో ఘనంగా ముగిసాయి,ఈసందర్భంగా ఆ గ్రామాలలోని మహిళలు, యువతులు,తీరొక్కపూలతో తయారు చేసిన బతుకమ్మలతో బతుకమ్మ సంబరాల ప్రదేశాలకు భారీగాతరలివచ్చి బతుకమ్మ ఆటాపాటల తో,మేళతాళాలతో ఊరేగింపుగా బతుకమ్మలను తీసుకెళ్లి గ్రామల సమీపంలోని కాలువలు,చెరువులలో నిమజ్జనం చేశారు,

## తల్లాడ మండలంలో పంటలను పరిశీలించినశాస్త్రవేత్తలు





మండలంలో రెడ్డిగూడెం,కొత్త వెంకటగిరి గ్రామాల్లో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జై హేమంత్ కుమార్,డా రవి కుమార్,మరియు వరి పరిశోధన స్నానం, రాజేంద్రనగర్,హైదరాబాద్, శాస్త్రవేత్త డాక్టర్ టి కిరణ్ బాబు మరియు వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్,ఉద్యానశాఖ అధికారి మీనాక్షి,మిరప మరియు పత్తి,వరి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నాగుల్ మీరా, గురుమూర్తి రైతులు దిరిశాల వెంకట నరసయ్య సత్యనారాయణ పాకలపాటి వీరభద్రరావు,నరసింహారావు వెంకటేశ్వర్రవు,రామకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు

## తల్లాడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





తల్లాడ పట్టణంలోని యాచవరపు బజారు(రెడ్డీస్) లో బతుకమ్మ సంబరాలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారితో పాటు బతుకమ్మలను వినూత్న రీతిలో హంస వాహనంపై ఊరేగించారు. హంస వాహనం కొత్తదనంలో ఉండటంతో చూపరులను ఎంతో ఆకట్టుకుంది. గత తొమ్మిది రోజుల నుంచి బతుకమ్మ ఉత్సవాలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాచవరపు వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి, జోష్ణ,కవిత,శైలు,శ్రీలత,సిరి, తదితరులు పాల్గొన్నారు

## కేశ్వాపురంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.మహిళలు బతుకమ్మ సంబరాలు చివరి రోజు కావడంతో భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి,మేళతాలలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో వనిగండ్ల మాధవరావు,అశోక్,మహిళల వనిగండ్ల పద్మావతి, సాదం నాగమణి,చావా శోభారాణి,పసుపులేటి నాగమణి,నాగమణి,చావా అరుణ, అడపాల శ్రీ లక్ష్మి .గ్రామ పెద్దలు,చావ నాగేశ్వరావు,వనిగండ్ల వెంకటేశ్వరరావు,సాదం రమేష్,చిన్నంశెట్టి శ్రీనివాసరావు,చావా సురేష్,వనిగండ్ల కృష్ణమూర్తి,కోటేశ్వరరావు, చుండూరు ప్రభాకర్,అడపాల నాగేశ్వరరావు, పసుపులేటి నాగమణి,కట్టా వెంకటేశ్వరరావు,కట్టా వీరేందర్,,బోడేపూడి రామారావు,గోపాలరావు,రంగిశెట్టి రమేష్,గ్రామ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com